# శ్రీ లక్ష్మీనృసింహ ప్రపత్తి:

**1.లక్ష్మీనృసింహ లలనాం జగతోస్య నేత్రీం**

**మాతృస్వభావ మహితాం హరితుల్య శీలాం |**

**లోకస్య మంగళకరీం రమణీయ రూపాం**

**పద్మాలయాం భగవతీం శరణం ప్రపద్యే||**

తాత్: లక్ష్మీదేవి నృసింహునికి ప్రియమైన ఇల్లాలు. ప్రపంచమునకు జ్ఞానశక్తిని ప్రసాదించునది. సాక్షాత్తు పరమాత్మునివంటి స్వరూపస్వభావములుగలది. ప్రపంచమునకంతకును తల్లివంటిది. దయ, వాత్సల్యము మున్నగు గుణములచే ప్రకాశించుచున్నది. లోకమునకు మంగళకరురాలైనది. సుందరమైన రూపము, లావణ్యము కలది, భగవత్స్వరూపురాలైనది. అట్టి లక్ష్మీదేవిని శరణు వేడుచున్నాను

**2.శ్రీయాద నామక మునీంద్ర తపో విశేషాత్**

**శ్రీ యాద్రిశైల శిఖరే సతత ప్రకాశౌ |**

**భక్తానురాగభరితౌ భవరోగ వైద్యౌ**

**లక్ష్మీనృసింహ చరణౌ శరణం ప్రపద్యే||**

తాత్: శ్రీ యాదుడను పేరుగల మహర్షి పూర్వ కాలమున గొప్ప తపస్సుచేసెను. ఆ మహర్షి తపస్సునకు సంతసించిన లక్ష్మీనృసింహుడు యాదగిరియందు నిత్య నివాసము చేయుచున్నాడు. అట్టి లక్ష్మీనృసింహుని పాద పద్మములు భక్తులైనవారియొక్క కోరికలను తీర్చునవి. సంసారమనే రోగమునకు వైద్యుని వంటివి. అట్టి రోగమును నివారించునవి యని భావము.అటువంటి శ్రీ లక్ష్మీనృసింహస్వామి పాదపద్మములకు ప్రపత్తి చేయుచున్నాను

**3.దేవ స్వరూప వికృతావపి నైజరూపౌ**

**సర్వోత్తరౌ సుజనసరు నిశేవ్యమానౌ |**

**సర్వస్య జీవనకరౌ సదృశస్వరూపౌ**

**లక్ష్మీనృసింహ చరణౌ శరణం ప్రపద్యే||**

తాత్: భగవంతుడు తన నిజ స్వరూపమును మార్చుకొనినృసింహరూపమును ధరించినాడు.
కాని భగవంతుని పాదములు మాత్రము ఉన్నదున్నట్లుగానే ఉన్నవి. ఏమియునూ మారలేదు. సర్వశ్రేష్ఠములైనవి. ప్రతినిత్యము పెద్దలందరిచేత సేవించబడినవి. భక్తులైనవారికి ప్రాణమువంటివి. లోకోత్తర సౌందర్యముకలవి. అటువంటి లక్ష్మీనృసింహుని పాదములకు ప్రపత్తి చేయుచున్నాను.

**4.లక్ష్మీశతే ప్రపదనే సహకారభూతౌ**

**త్వత్తోప్యతి ప్రియతమౌ శరణాగతానాం |**

**రక్షావిచక్షణ పటూ కరుణాలయౌ శ్రీ**

**లక్ష్మీనృసింహ చరణౌ శరణం ప్రపద్యే||**

తాత్: భగవంతుని ఆశ్రయించవలెనన్నచో అట్టివారికి భగవంతుని పాదములే మొట్టమొదట ఆశ్రయించ తగినవి. కావున భగవత్ ప్రపత్తికి సహాయము చేయునవి భగవంతుని పాదములే. అందువలన శరణాగతులైన భక్తులకు

భగవంతునికన్న అతి ప్రియములైనవి స్వామి పాదములే. లోక సంరక్షణములో సమర్ధములైనవి. అట్టి కరుణాస్వరూపములైన లక్ష్మీనృసింహుని పాదపద్మములకు ప్రపత్తి చేయుచున్నాను.

**5.ప్రహ్లాద పౌత్ర బలిదానవ భూమిదాన**

**కాలప్రకాశిత నిజా న్య జఘు న్య భావౌ |**

**లోకప్రమాణ కరణౌ శుభదౌ సురానాం**

**లక్ష్మీనృసింహ చరణౌ శరణం ప్రపద్యే||**

తాత్: వామనావతారుడైన భగవంతుడు బలి చక్రవర్తిని మూడడుగుల భూమిని యాచించిన సమయములో భగవత్ పాదపద్మములకు కల విచిత్రమైన శక్తి ప్రపంచమునకంతటికి వెల్లడియైనది. ప్రపంచమును కొలిచి తమ ప్రభావమును ప్రకాశింప జేసినవి. ఇంద్రాది దేవతలకు కూడా మంగళప్రదములైనవి. అట్టి భగవంతుని పాదపద్మములకు ప్రపత్తి చేయుచున్నాను.

**6.కాయాదవీయ శుభమానస రాజహంసౌ**

**వేదాంత కల్పతరు పల్లవ టల్లి జౌతౌ |**

**సద్భక్త మూలధనమి త్యుదిత ప్రభావౌ**

**లక్ష్మీనృసింహ చరణౌ శరణం ప్రపద్యే||**

తాత్:ప్రహ్లాదుని మానసమనేది మానస సరోవరమున రాజహంసవలె విహరించునవియును, వేదాంతములనెడి కల్పవృక్షముయొక్క చిగురుటాకుల వంటివియును, భక్తులైనవారికి మూలధనము వంటివైనట్టి లక్ష్మీనృసింహుని చరణములకు ప్రపత్తి చేయుచున్నాను.